# బడ్జెట్...

ఖజానా

మనం ఏ పని చేయాలన్నా, ఏదన్నా ఖర్చు పెట్టాలన్నా బడ్జెట్ వేసుకుంటాం. కాని అతి ముఖ్యమైన 'బడ్జెట్' జీవితాన్ని గురించినది. అది వేసుకుంటే జీవితం ఎంత సాఫీగా సాగుతుందో చెప్పే కథ ఇది!

"అమ్మ భోం చేసిందా?" అడిగాడు రఘు కూర్చుంటూ.

"లేదు. రాత్రిపూట భోజనం చెయ్యటం లేదు." కొంచెం బాధగా చెప్పింది రమ.

రెండు మూడు నిముషాలు ఆలోచిస్తూ ఉండిపోయాడు.

"కూర వెయ్యనా?" కదిపింది రమ.

"పోనీ... చపాతీ అయినా..." ఆ మాటలు పట్టించుకోకుండా అడిగాడు.

అతని మనస్సులోని బాధ కళ్ళల్లో తొంగి చూస్తోంది. అర్థం చేసుకుంది రమ. నెమ్మదిగా అతని చేతిమీద చెయ్యి వేసి నిమిరి... "నే నెంత ప్రయత్నించినా ఆవిడ ఒప్పుకోలేదు. పెద్దావిడ కదా...నరే అన్నీ..." గుటకలు మింగింది. రమకి సిగ్గుగా ఉంది. భర్తతో అలా చెప్పవలసి వచ్చినందుకు... అర్థం చేసుకున్నాడు రమను. నోట్లో ముద్ద పెట్టుకున్నాడు. రమ కూడా అన్నం కలుపుకుంది.

××× ××× ×××

చేనుకుంటున్న గడ్డం చిన్నగా గీసుకుంది

"రమా!" అని అరిచాడు.

మరుక్షణం అక్కడ ఉంది.

రేజర్ అక్కడ పెట్టి లేచాడు. "ఏం చేస్తున్నావ్?"

"గాస్ అయిపోయింది. స్టౌమీద వంట..."

"ఈ స్నానాలవీ... అమ్మ...ఎందుకమ్మా నీ కివన్నీ?"

అప్పటికే పిల్లలిద్దరికి ఒళ్ళు తుడిచేస్తోంది.

రమ నీళ్ళు నమిలింది.

"ను వ్విలా ఎందుకు? నా కిష్టంలేదు." తల విదిలించి చెప్పాడు రఘు.

గీసుకున్నచోట అయొడిన్ వేసి దూది నొక్కింది అమ్మ.

"అమ్మా!" అన్నాడు మంటకి

నవ్వుకుని వంటింట్లోకి వెళ్ళింది రమ.

దువ్వెన తీసుకుని- మనమల్ని దగ్గరకు తీసుకుంది అమ్మ.

రఘు మిగిలిన గడ్డం అద్దంలో చూసుకున్నాడు.

××× ××× ×××

తలుపు తీసి "మీరా?" అంది రమ.

"ఫైలు మరిచిపోయాను" అని లోపల కొచ్చి టేబిల్ మీద ఫైలు తీసుకున్నాడు. ఒకసారి చుట్టూ చూసి "అమ్మేది?" అన్నాడు.

"బయటకు వెళ్ళారు."

"బయటికా?" కనుబొమలు తీవ్రంగా ముడివేశాడు.

ఏదో చెప్పబోయి అతడి ముఖంలోకి చూసి నీళ్ళు నమిలేసింది రమ.

రమను చూసి తన్ను తాను సర్దుకున్నాడు రఘు. "తలుపు వేసుకో" అని చెప్పి వెళ్ళిపోయాడు.

××× ××× ×××

"ఏమిటోయ్, ఉత్సాహంగా ఉన్నావ్

విరిసీ విరియనట్టు నవ్వింది రమ.

"కొత్తగా కూడా ఉన్నావ్!" మరి కాస్త నవ్వుతూ అన్నాడు.

"కొత్త చీర కదా!" పెదవి బిగించి నవ్వింది.

"కొత్త చీర కొన్నావా?" యధాలావంగా అడిగాడు రమను దగ్గరకు తీసుకుంటూ.

"అత్తగారు ఇచ్చారు." ఆ ప్రశ్నకు జవాబిచ్చింది.

ఏదో దెబ్బ తగిలిన వాడిలా రమను వదిలేశాడు.

"నేను వద్దన్నాను. కాని ఆవిడే బలవంతం చేశారు. నీళ్ళు నములుతూ చెప్పింది రమ.

మంచంమీద అటు తిరిగి పడుకున్నాడు ఏవో ఆలోచనలో మునిగినవాడిలా.

"ఎక్కడిది అని అడగాలంటే..." రమ ఇంకా చెప్పబోతోంది.


రఘు ఒక్కసారి ఆమె కళ్ళల్లోకి చూశాడు.

"అదే భయం... ఎలా?" తలవంచుకుని చెప్పింది.

రఘు కళ్ళకు చెయ్యి అడ్డం పెట్టుకున్నాడు. రమ ఇంకా ఏదో మాట్లాడించబోయింది. కాని.

రమ మనస్సు చివుక్కు మన్నది. లేచి ఆ చీర విప్పెయ్యా లనుకున్నది. ఆ ఓపిక కూడా లేనట్టు అనిపించింది. విపరీతమైన నీరసంగా అనిపించింది. వెనక్కు వాలింది. ఏవో ఆలోచనలు.

ఈ కొత్త అతిథి వలన తన జీవితం పంజరంలా తయారయిందా? తన ఫ్రెండ్ చెప్పిందే నిజమా?



ఇలా కలిసి బ్రతకడం కష్టమా? ఆ రోజు నుంచి ఈ రోజు వరకు రఘు ఇలాగే ఉన్నాడు.

"మా అత్తగారైతే రెండో కూర చేయలేదని, మరో టిఫిన్ అన్నా లేదని, అది తుడుచుకోమని, ఇది బాగుచెయ్యమని ఇలా చంపుకు తింటుంది. నా స్వేచ్ఛ నాకు లేదు."

"నా కా సమస్య లేదు." నవ్వుతూ చెప్పింది రమ.

"మా అత్తగారైతే... పిల్లలతో సమానంగా వాదులాడుతుంది. ఆ తగవులు తీర్చలేక చచ్చిపోతుంటాను. పిల్లలో, ఆవిడో తేల్చుకోవలసిన విషమ సమస్యగా తయారయింది."

"ఆవిడా, పిల్లలూ బాగా కలిసిపోయారు. ఫర్వాలేదు." రమ.

"ముఖ్య సమస్య అసలు ఈ భర్తలు మన కొంగు పట్టుకుని తిరుగుతూ కాళ్ళా వేళ్ళా పడుతూ... బ్రతిమాలుతూ అలా ఉంటారనుకో. వాళ్ళమ్మ సపోర్ట్ దొరకగానే పెద్ద అయ్యేఎస్ ఆఫీసర్‌లా పోజుకొట్టుకుంటూ, వాళ్ళమ్మ దగ్గర పెద్ద మనిషి అనిపించుకోవా లన్నట్టు ఆర్డర్స్ మొదలు పెట్టి మన పీకల మీద కూర్చుంటారు. చివరకు మంచి నీళ్ళు గ్లాసులో పోసుకోవడం కూడా తప్పనుకుంటారు.

అప్పుడు మనలో సహనం చచ్చిపోయి మానవత్వం పోయి..."

"లేదు... లేదు ... రఘు మరీ అలాంటి వాడు కాదు" నవ్వు ఆపుకోలేకపోయింది రమ.

"ఇ న్నెందుకు? అత్తా కోడ ళ్ళిద్దరికి పడదు."

"ఎందుకు?" రమ అడిగింది.

"నీకు చెప్పలేకపోతున్నామేఁ తల్లీ! అది కొబ్బరి నూనె సీసా మూతి చిన్నది అన్న పాయింట్ నుంచి బోఫోర్స్ గన్ దాకా ఏదైనా కావచ్చు. ఒక విషయం చెప్పనా? పిల్లలు బ్లూ కాన్వెంటులో చదువుతున్నా రనుకో. వాళ్ళకా డ్రస్ ఏమిటని ఆ నీలం నలుపులానే ఉందని, అది వేసుకోవడం శాస్త్రరీత్యా తప్పని - ఇలా రోజా నణగడం మొదలైం దనుకో, అది స్కూలు యూనిఫారమనీ, దాన్ని మనం మార్చకూడదని, ఇంకా ఏవో రూల్స్ రెగ్యులేషన్స్ చెప్తావ్. అయినా ఆ నణుగుడు, గొణుగుడు ఆగదు. మన ఇష్టంలేకపోతే టీ.వీ. కట్టయ్యడం లేదా? తోటకూర మానేసి బీరకాయ వండుకోవడం లేదా? రాజీవ్ గాంధీని మార్చేసి సింగ్ గార్ని కుర్చీ ఎక్కించలా? ఆయన్నీ దించేసి ...అది అలా ఉంచు. ఎన్.టి. అర్ స్థానంలో మరొకాయన రాలే? ఆయన అమెరికా వెళ్ళ లేదా? దూరదర్శన కేంద్రం 'దాన వీర శూర కర్ణ' ప్రచారం చెయ్యడంలా? ఇలా ఎన్నో విషయాలు చెప్తారు. అప్పుడు నీవు చచ్చినట్లు ఆ బ్లూ కాన్వెంట్‌లో నీ పిల్లల్ని మాన్పించేసి రెడ్ కాన్వెంట్‌లో చేర్చాలి. ఆ డ్రెసెస్ ప్రక్క వాళ్ళ పర్మిషన్ తీసుకుని ఆ పనిమనిషి కివ్వాలి. మన పనిపిల్ల కొస్తే మళ్ళీ ఆవిడ ఒప్పుకోకపోవచ్చు."

రమ నవ్వు ఆపుకోలేకపోయింది. తెరలు తెరలుగా నవ్వింది. "ఇక చెప్పలేను గాని! అత్తతో పాట్లు అన్నీ ఇన్నీ కాదు. చెప్పడం నా వల్ల కాదు. పడడం నీ వల్ల కాదు. ఒక్క ముక్క చెప్పనా? అత్త లేని కోడలు ఉత్తమురాలు."

నిజమా? అలా ఆలోచిస్తూ అవన్నీ గుర్తు చేసుకుంటూ నిద్రలోకి జారిపోయింది రమ.

*** ***

ఆయుష్మాన్ భవ! అమ్మయ్య ఆశీర్వదించేశాను" గుండెల మీద చెయ్యి వేసుకున్నాడు రామలింగయ్య.

"రా బాబాయ్ .. రా" అన్నాడు రఘు.

"ఇవాళ ఆదివారమా ...? శుభం. నీవు ఇంట్లోనే ఉన్నావ్. మంచిది. నాకు సెక్రటేరియట్‌లో పనిపడి ఆ పని పూర్తి చేసుకొని మిమ్మ ల్నోకసారి చూసి ... అమ్మాయ్ .. రమా కాస్త మజ్జిగ తేట పొయ్యమ్మా. పైన ఎండలు .. కలికాలం మండిపోతున్నాయ్ .. అయితే ధరలంత కాదనుకో. ధర లేమిటోయ్ రఘూ! ఈ సంవత్సరం మనం గొప్ప కరువు అనుభవించాలని రాసి ఉంది. కాదంటావా? నే నిన్ని రోజులు ఉంచిన అసలు ఈ తుఫాను రాకముందు నుండే దీని గురించి ఎడతెరిపి లేని ఆలోచనలు చేస్తున్నాను .. అఁ!

"అమ్మాయ్ సుజాతా!"

"నా పేరు రమండీ!"

"అదే మజ్జిగ బావుంది! అసలు ఆ హస్తంలో ఉంది. అమృత హస్తం కదా!"

" అలాటి దేమీ లేదండి"

"లేకపోవడం ఏమిటి? సాక్షాత్తు పేరుకు తగ్గట్టు అన్నపూర్ణలా ఆదరిస్తే."

"నా పేరు రమండీ!"

"రమే లేవమ్మా. అన్నపూర్ణకీ, రమకీ తేడా ఏమిటమ్మాయ్. ఆమే లక్ష్మి, ఈమే ఆ అంశే .. అసలు స్త్రీ లందరిలో ఆ లక్ష్మి కళ కొద్దో గొప్పో ఉంటుంది. అందుకే ఆ సహనం. ఆ సిరి కా దంటావా రఘూ?

అనను బాబాయ్." అంటే ఏమిటో రఘుకు తెలుసు.

"అవునూ మొన్న పల్లెకు వెళ్ళా రంట అన్నీ సెటిల్ చేసేసుకున్నారు.

"అబ్బే.. ఏమున్నాయి?" మామూలుగా అన్నాడు.

"నిజమే ఏముంటాయ్?' అన్నీ అప్పులే. ఆ ఇల్లూ, అదీ అమ్మేశారంటగా! పోనీ అలాగన్నా అప్పులు తీరాయా? మేం పెద్ద వాళ్ళం. పెద్ద మనిషి తరహాగా పోవాలి. మా బుద్ధి మా కుండాలి. మీకు కోటలు, పేటలు కట్టివ్వక పోయినా మీ లెక్కలకి బరువుగా అప్పులు చూపించకూడదుగా! ఎన్నను... మీ నాన్నకు ముందుచూపులేదు. మీ అమ్మకు వెనకవెయ్యడం చేతకాలేదు. నేను చూడు, వాళ్ళ కిచ్చేది వాళ్ళకి కిచ్చి, నా పోషణకు నే నుంచుకున్నాను. మీ పిన్ని పోషణకు బ్యాంకులో ఉంది. ఆ తెలివి ఉండాలోయ్. ఏ రోజు కారోజు కాదు. కాస్త రేపనేది ఉంది. దాని గురించి ఆలోచించాలి."

రఘు తల ఎత్తలేదు. నేల చూపులు చూడసాగాడు.

"అదేమీ కాదండి. మాకు ఇక్కడ ఉద్యోగాలు. ఆ పల్లెలో ఇల్లెందు కని .." రమ అడ్డుకోబోయింది.

"నాకు తెలుసమ్మ నీ బాధ. ఎన్నో ఆశలు,



**గిట్టుబాటు**

"ఇకనుంచి నేను అయ్యగారి బట్టలుతక నమ్మా!" కచ్చితంగా చెప్పింది రంగమ్మ.


"ఎందుకని?" అడిగింది అలివేణి.

"గిట్టుబాటు కావట్లే దమ్మా!" చెప్పింది రంగమ్మ.

"ఎందుకని? ఉతికినందుకు డబ్బులు సరిగ్గా ఇస్తున్నాను కదే!?" అంది అలివేణి ఆశ్చర్యపోతూ.

"నాకు బట్టలేసేటప్పుడు మీరే జేబులన్నీ బాగా వెతికి వెతికి వేస్తున్నారు కదా! అందుకని" చెప్పింది రంగమ్మ.

కె. వెంకటరామ అక్కయ్య (పామర్రు)



కోరికలతో మెట్టి నింటికి వస్తావ్. నీ కెలా స్వాగతం చెప్పా లన్నది, నీ సంతోషం చూడాలన్నది మా బాధ్యత. ఆ బుద్ధి..."

రమకు అర్థం అయింది. అయన ధోరణి. మరి మాట్లేడే ప్రయత్నంచెయ్యకూడ దనుకుంది.

"అవును అమ్మా, నాన్నల్ని ఇద్దరూ పంచుకు న్నారట."

"అబ్బే పంచుకోవడం కాదండి. రమకు అర్థు కోక తప్పలేదు."

"నేను మొన్న వైజాగ్ వెళ్ళాను. ఏమైనా నీ మరిది చాలా తెలివైనవా డమ్మోవ్! అయన తండ్రిని తీసుకొని వెళ్ళాడా? ఫ్యాన్సీ ఫ్లోర్స్ తెరిచాడు. అందులో కూర్చోబెట్టాడు. అయనచేత భలే పని చేయిస్తున్నాడు. రెండు పూటలా పెట్టిన ఖర్చు. మా రఘు చిన్నప్పటి నుండీ అమాయకుడే. ఏమీ తెలియదు. వెర్రి వెధవను చేసి అమ్మను అంటగట్టాడు. అవిడ ఏం చేస్తుంది? పోషణ తప్పదు. పైగా ఇంట్లో అత్తగా రుంటే దేనికీ స్వేచ్ఛ ఉండదు. నీ కష్టం అంతా ఇంతా కాదు. నీ సహనానికి చేతు లెత్తి దండం పెట్టాలి. చిన్నదానవై పోయావు."

రమకు చాలా అనీజీగా అనిపించింది. రఘు ముఖం అయితే చూసి తీరాలి.

"ఇంతకీ మీ అత్త గారేది? లోపలుందా, ఉన్నా వర్కాలేదు. నేను ముఖం మీద ఒక మాట, వెనుక ఒక మాట అనే మనిషినే కాదు. ఏదీ అవిడ్ని చూస్తాను. మనం తిండి మనం తినలేని ఈ రోజుల్లో మరొకర్ని పోషించడం మాటలా? వాళ్ళు తల్లిదండ్రు లవనీ, వా ళ్ళమ్మా నాన్న లవనీ. లేచి లోపలకు బయలుదేరాడు. రమకు తప్పలేదు అతని ననుసరించడం.

రామలింగయ్యను చూడగానే చెరుగుతున్న చేట పక్కన పెట్టి సర్దుకుని లేచింది అమె. ఎదురుగా బియ్యం ఉన్నాయి.

"ఏమ్మా బావున్నావా? సీతా మహలక్ష్మివి. నీకా ఈ కష్టాలు? అరెరె నా గుండె తరుక్కుపోయిం దనుకో. పెళ్ళి జరిగి ఆ ఇంట్లో కాలు పెట్టి ఇప్పటి వరకూ ఎప్పుడూ అన్నయ్యకు దూరంగా ఉండలేదు. ఆ ముందు చూపు వాడికి లేకపోయింది. పోనివ్వమ్మా. పిల్లల కుండద్దూ? ఎందుకు కంటాం? ఎన్ని కష్టాలు పడి పెంచుతాం! అబ్బెబ్బె! కరువులు... కరువులు. కలికాలం... పిల్లల్లో ఆ భయం, భక్తి పోనీ ఆ ప్రేమలు ఉన్నాయా? ఇంత అర్భకులై పోయారేమి టమ్మా? మన కాలంలో ఇంత ఏడ్చామా తల్లిదండ్రులను చూడటానికి? వాళ్ళని సాక్షాత్తు దైవస్వరూపులుగా భావించి... ఇంతెందుకు? నీ వెంత సేవ చేశావు? మీ అత్త మామలకు? ఆ పుణ్యం అన్నా.. చ్చొ ప్పే! ప్పొ చ్చే అరెరె"

రమ కంగారుగా భర్త ముఖంలోకి చూసింది.

"అ... కూర్చోమ్మా. సహనానికి నీవు పెట్టింది పేరు. మొన్న మా పెద్దాడు ఢిల్లీ నుండి వచ్చాడు. వచ్చి నాలుగు రోజు లున్నాడు.. ఎన్నో తెచ్చాడు. అకు జోళ్ళు, చేతి కర్ర. ఇదిగిదుగో ఈ కళ్ళ జోడు. నాన్న నాన్నా అంటూ ఒక్క క్షణం




విడిచిపెట్టలేదు. తనే దగ్గరుండి అన్నీ తిపిస్తుంటే ఇదే కదా స్వర్గం అనిపించిందంటే. అసలు ప్రేమను మించిన స్వర్గం ఉందీ! వాళ్ళమ్మ అన్నా అంతే. చిన్న కోడలు వాళ్ళత్తకు కన్న నలతగా ఉందంటే మరు క్షణం ఇంట్లో ఉంటుంది. అఁ అఁ... అసలు వాళ్ళేదో మనకు పెట్టెయ్యాలని అఘోరిస్తామా? ఏదో పలకరింపు. ఆ పలకరింపే పెద్ద బరువైతే ఎలా? మనం డబ్బు, దస్కం ఇస్తే సేనా? లేకపోతే తల్లీ దండ్రీ కామా? ఈ వయస్సులో మీ రిద్దరూ ఇలా చెరొక చేటా. నాకు కన్నీ రాగడం లే దనుకో!"

"రమా! అయనకు భోజనం పెట్టమ్మా. అని టక్కున కూర్చుని బియ్యం చెరగ సాగింది అమె.

రామలింగయ్య ఏదో చెప్పబోయి అ చేట చప్పుడులో కుదిరేలా లేదని ఊరుకున్నాడు.

** ** **

రమా అసహనంగా అటూ ఇటూ తిరుగుతోంది. తను గరుసుది అనుకున్నానరే అని నిర్ణయించుకుంది. పైన ఫేన్ తిరుగుతోంది. అయినా రమ ముఖం నిండా చెమట.

అత్తగారు వచ్చింది. ఫ్రిజ్ తీసి లోపల పొకెట్లు పెట్టబోయింది. రమ అడ్డం వెళ్ళి నిల్చుంది. "ఏమిటీ" గొంతు బొంగురు పోయింది.

తల వంచుకునే చెప్పింది. "అయిస్క్రీమ్ - పిల్లలకు."

"అక్కర్లేదు. మమ్మల్ని గాడిదలు చేయాలనే మీ ఉద్దేశ్యం? మీరు రోజూ వెళ్ళి అ ఉద్యోగం ఉద్ధరించి మమ్మల్ని పోషిస్తే గాని గతి లేని స్థితిలో ఉన్నామా? ఎందుకు? ఎందుకు మా కిలా పిచ్చెక్కిస్తారు? మీ కేం ద్రోహం చేశామని? మా రెక్కల కష్టంతో బ్రతుకుతున్న మాకు మనశ్శాంతి లేకుండా..."

"కూర్చో" చాలా నెమ్మదిగా చెప్పింది. ఫ్రిజ్ తలుపు మూసి.


"అక్కర్లేదు! మాకు పిచ్చెక్కుతోంది. మీతో మేము..."

రమ బుగ్గలు నిమిరింది. "కూర్చో. మనిద్దరి మధ్య అవగాహన ఉండాలి. చూడు రమా! నీవు నాకు కన్న కూతురు లాంటి దానివే తప్ప మరొకటి కాదు. జీవితం అనేది ఒక పెద్ద ఇంద్రజాలం. దాన్ని మనం ఏ దృష్టితో చూస్తే అదే దృష్టితో కనబడుతుంది. ఒక్క క్షణం అలోచించి చెప్పు. నా వల్ల నిజంగా మీరు బాధ పడుతున్నారా?"

తడబడింది రమ.

"లేదు! అలా బావిస్తున్నారు. ప్రజ లే మనుకుంటారో అని ఊహించి భయపడుతున్నారు. నా గురించి మీరు కాస్త ప్రశాంతంగా అలోచిస్తే నా సంతోషాన్ని గుర్తించేవారు. నిజం. నేను ఎంతో చదువుకోవాలని ఉవ్విళ్ళూరుతుంటే పెళ్ళి చేశారు. అత్తవా రింటికి వెళ్ళాను. ఆ రోజు నుంచి ఆ గడప దాటలేదు. అయన్ని విడిచి పెట్టలేదు. ఆ ఇంట్లో నే నొక యంత్రాన్ని అయన నా మెడలో తాళి గట్టిన క్షణమే. నా గురించి అలోచించడం మానుకున్నారేమో అనుకుంటాను.

జీవితం గురించి నా అలోచనలే వేరు. అదొక అందమైన కల! అయనకు జీవితం పొద్దుట కాఫీ, స్నానానికి వేడి నీళ్ళు. వేడి వేడి అన్నం, అయన పని. స్నేహితులు - ఇంతే, నా బాధలు, నా ఊహలు, అలోచనలకు అందులో తావు లేదు. చెప్పింది విను.



అలా ఏడు! అంతే ఆయన చెప్పేది. ఎన్ని సంవత్సరాలు మేం కలిసి ఉన్నామని కాదు. ఎంతగా కలిసి ఉన్నా మన్నది ఆలోచించాలి. తెల్లవారిన దగ్గర్నుండి ఆయన తిట్లకు, హెచ్చరికలకు, ఎత్తిపొడుపులకు, అదే రొటీన్. నన్నుగా ఎక్కడికీ పంపరు. నాకు బంధువు ల్లేరు. స్నేహితు ల్లేరు. మ రే విధమైన స్వేచ్ఛ లేదు. చివరకు నాకేం కొనుక్కోవాలన్నా డబ్బు లేదు. అన్నీ ఆయన చేతిలోనే, ఆ నిర్ణయం ప్రకారమే.

"ఇప్పుడు ఇక్కడి కొచ్చాక అస్తమానూ ఇంట్లో ఒక బల్లలా, కుర్చీలా మీకు అడ్డంగా ఉండేకన్నా నా జీవితం నేనెందుకు జీవించ కూడదు అనుకున్నా. అందుకే - మన పిల్లల కాన్వెంటు లోనే నాకున్న కొద్ది పాటి విద్యతో చిన్న ఉద్యోగం, ఇదుగో పిల్ల లిద్దరి పేరునా చెరో యాభై రూపాయలు కడుతున్నాను. మిగిలింది నా ఆనందానికి, నా కోసం. మీ అందరితో కలిసి అయిస్ క్రీమ్ తినడానికి మీ అందరితో కలిసి వేరు సెనగ కాయలు తినడానికి. పోనీ సినిమాకు.. కాదు నీతో స్నేహానికి, ఇందులో నాకు స్వేచ్ఛ ఉంది. జీవిస్తున్న తృప్తి ఉంది, ఆనందం ఉంది. నా పిల్లల కోసం నేనేమీ చెయ్యలేక పోయాను. నా మనమలకు చేసుకుంటున్న తృప్తి. నా జీవితం నా కిప్పుడు తూకంగా ఉన్నది.

"ప్రేమ అంటే ఏమిటి? బాధ్యత... చక్కని అవగాహన, అర్థం చేసుకోవడం, స్వేచ్ఛను హరించక పోవడం. స్నేహితుల్లా ప్రవర్తించడం. అత్తా కోడళ్ళైనా, మొగుడూ పెళ్ళాలైనా, తల్లీ కూతుళ్ళైనా, ఇరుగూ పొరుగైనా ఒక్కటే! ఒకరికి కష్టం కలగకుండా - వారి ఇష్టం గమనించి ప్రవర్తిస్తే అదే జీవితం! అంతకు మించి లేదు. ఇప్పుడు చెప్పు. నా వల్ల మీకు ఇబ్బందిగా ఉంటే ఈ సంధ్యా సమయంలో నేను మీకు అనుగుణంగానే ఉంటాను. మీరెలా అంటే అలా. సరేనా? ఔననే, కాదనో ఆలోచించి చెప్పు." ఆ తరువాత మౌనంగా ఉండి పోయిం దావిడ.

రమ మాట్లాడ లేదు. నెమ్మదిగా అత్తగారిని అల్లుకు పోయింది.

బయట తలుపు దగ్గర కళ్ళు చెమర్చాయి.

* * * *

ఆ మర్నాడు రఘు రమను కేక లేస్తూ వచ్చాడు. "ఇదుగో.. నీకు.." అంటూ వంద రూపాయలు ఇచ్చాడు..

"నాకా?" అంది కను బొమ్మలు దగ్గరగా చేర్చి రమ.

"అవును, అంతేకాదు.. నీ చెప్పటి నుంచో అడుగుతున్న కుట్టు మిషన్ ఇవాళ వస్తుంది. దానితో మా ఆకారాలు నీ ఇష్టం వచ్చినట్టు మార్చెయ్య డానికి లైసెన్సు ఇస్తున్నాను" రఘు నవ్వాడు.

"అది సరే! ఇదేమిటి?"

"నీ ఖర్చులకు, దానితో మాకు బోల్టు కొని పెట్టవచ్చు.. తయారు చేసి పెట్టవచ్చు, దొంగలా నువ్వే దాచుకోవచ్చు. నీ ఇష్టం."

"అంటే?"

"అంటే అమ్మని, నన్ను పిల్లల్ని సినిమాకు తీసుకెళ్ళ వచ్చు. అయిస్‌క్రీమ్ ఇప్పించొచ్చు. మరీ ముద్దొస్తే బట్టలు కుట్టించొచ్చు."

"నాన్నా. నాకు కారు.."

"అవును. మన బుజ్జిగాడికి కారు కొనవచ్చు. నాకు స్కూటర్ కొనవచ్చు".

"ఏమిటీ? ఈ డబ్బులతో.." వస్తున్న నవ్వుని అపుకుంటూ కళ్ళు పెద్దవి చేసి అడిగింది రమ.

"ఎలాగో తెలియాలంటే అమ్మను అడుగు," అమ్మకు దగ్గరగా నిలబడి ఆప్యాయంగా చూస్తూ చెప్పాడు. అమ్మ తల ఎత్తి చూసి నవ్వింది.

"నిజమే కిరాణా తెచ్చుకోవాలన్నా బట్టలు కొనుక్కో వాలన్నా బడ్జెట్ తయారు చేస్తాం, ఒక పెళ్ళి అన్నా మరో టన్నా ప్లాన్ వేసుకుంటాం. కాని అన్నింటికన్నా విలువైన జీవితాన్ని జీవించడాన్ని ఏ ప్రణాళికా లేకుండా నిర్లక్ష్యం చెయ్యడం ఎంత తప్పు! ఆ తప్పు మనం చెయ్యొద్దు. ఇందులో ఎంత హాయిగా జీవించవచ్చో. జీవించి చూపిద్దాం. ఓ.కే.?" అన్నాడు రమకు కన్ను కలుపుతూ.

రమ అత్తగారి వైపు కను కొలకుల్లోంచి చూసింది. ఆమె పెదవులు బిగించి మనవల్ని దగ్గరకు తీసుకుంది. వాళ్ళిద్దరూ ఒకళ్ళ నొకళ్ళు వెక్కిరించుకున్నారు. ★

